




# జోర్దార్

JORDAR TELUGU DAILY PAPER

జాతీయ, సామాజిక, సాంస్కృతిక, తెలుగు దినపత్రిక






సంపుటి :03 సంచిక:332 పేజీలు :04 ధర :03/- సోమవారం 25 నవంబర్ 2024 www.epaperjordartelugudaily.com Teltel01974


# స్టేట్ చైల్డ్ లైన్ అధికారుల తప్పిదం

(హైదరాబాద్ జోర్దార్ ప్రతినిధి)

హైదరాబాదులో ఉన్నతాధికారుల తప్పిదం వల్ల భూపాలపల్లి జిల్లాలో చైల్డ్ లైన్ లో పొరపాటు జరిగిందని జిల్లా చైల్డ్లన్ కోఆర్డినేటర్ తిరుపతి తెలిపారు. భూపాలపల్లి జిల్లా కాటారం మండలం కొత్తపల్లి పాఠశాలలో బాల కార్మికుల చేత పనులు చేయిస్తున్నారనే ఫిర్యాదు మేరకు తాము విచారణ చేయాల్సి ఉండగా మండలం పేరు చెప్పినందువల్ల కొత్తపల్లి గ్రామానికి వెళ్లి వచ్చినట్లు తిరుపతి తెలిపారు స్టేట్ ఆఫీసు నుంచి జిల్లా పేరు మండలం పేరు గ్రామం పేరు స్పష్టంగా రానందువల్ల విచారణలో కొంతమంది పొరపాటు జరిగినదని సోమవారం రోజు నాడు మరోసారి విచారణ జరిపించి న్యాయం చేస్తామని జిల్లా కోఆర్డినేటర్ తిరుపతి తెలిపారు

# పెద్దపల్లి జిల్లాలో షాడో విద్యాధికారి పెత్తనం

**పరేషాన్ లో విద్యాశాఖ ??**

(కరీంనగర్ జోర్దార్ నిఘా బృందం)




అధికారం లేని వ్యక్తి పెత్తనం వల్ల విద్యాశాఖ గాడి తప్పింది పెద్దపల్లి జిల్లాలో విద్యాశాఖ గాడి తప్పింది.. తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు నిబంధనలో ఇక్కడ తుంగలో తొక్కుతున్నారు. ఒక మానిటరింగ్ అధికారి జిల్లా విద్యాశాఖ ను భ్రష్టు పట్టిస్తున్నారు. అన్నీ తానై వ్యవహరిస్తూ కొందరిని అణగదొక్కుతున్నట్లు తెలుస్తుంది గత కొన్ని నెలలుగా పెద్దపెల్లి జిల్లాలో విద్యాశాఖ పాలన గాడి తప్పి అక్రమాలకు అవినీతికి నిలయంగా మారిందని ఆరోపణలు ఉన్నాయి ప్రభుత్వ నిధులను కూడా దొడ్డదారిన దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.పెద్దపల్లి జిల్లాలో ఒక ఒక మానిటరింగ్ అధికారి తన ఇస్తారాజ్యంగా ప్రవర్తిస్తూ జిల్లా విద్యాశాఖ పరిపాలన గాడి తప్పేలా చేస్తున్నారని ఆరోపిస్తున్నాయి. ధర్మారం మండలంలో పత్తిపాక పాఠశాలల్లో ఒక ఔట్సోర్సింగ్ ఉద్యోగిని పెద్దపెల్లి జిల్లా కేంద్రానికి నోటి మాట ద్వారా బదిలీ చేయడం వెనుక పెద్ద తతంగం జరిగిందని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. పత్తిపాక పాఠశాల విద్యార్థులకు కళా నైపుణ్యాన్ని లేకుండా చేస్తూ ఒక జిల్లా స్థాయి అధికారి కలెక్టర్ పేరు చెప్పి విద్యార్థులకు అన్యాయం చేశారని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి .పెద్దపల్లి బాలికల హైస్కూల్లో ఇప్పటికే డ్రాయింగ్ టీచర్ ఉన్నప్పటికీ మరొకరిని ఓరల్ డిప్యూటేషన్ పై వేయడం ఏమిటని విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. అలాగే ఒక విద్యాశాఖ అధికారి తనకు అధికారం లేకపోయినా సర్వ శిక్ష అభియాన్ కారును దుర్వినియోగం చేస్తూ పథకానికి గండి పెడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి.ఒక వ్యక్తి మానిటరింగ్ అధికారిగా ఉంటూ అందరి పై పెత్తనాలు అక్రమాలకు పాల్పడుతున్న విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ జరిపించాలని విద్యావేత్తలు డిమాండ్ చేశారు. జెండర్ ఈక్విటీ నిధులను సంబంధము లేని మానిటరీ అధికారికి ఇచ్చి అక్రమాలకు తెరలేపారని ఆరోపణలు ఉన్నాయి ఏ పని కావాలన్నా పైరవీకారులకు కాసులు పంపాల్సి వస్తుందని ఒక వ్యక్తి ఈ వసూళ్ల రాజాగా ఉన్నాడని ఆరోపణలు ఉన్నాయి విద్యాశాఖ కు చెందిన సర్వ శిక్ష అభియాన్ కారును కూడా అందరూ అధికారులు వాడుకోకుండా ఒకరిద్దరే వాడుకొని జిల్లా అధికారుల ఆదేశాలను తుంగలో తొక్కుతున్నారు సమగ్ర శిక్ష కార్యక్రమాన్ని సక్రమంగా సాగకుండా కొంతమంది ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది ప్రభుత్వము విద్యాశాఖ అభివృద్ధికి కేటాయించిన రెండు ప్రభుత్వ కార్లను కూడా నిర్మల్ వంటి పట్టణాలను తిరుగుతున్నట్లు లాగు బుక్కు ద్వారా తెలుస్తుంది.. ట్రెజరీ అనుభవం ఉన్న వారిని ఫైనాన్షియల్ అకౌంట్ ఆఫీసర్ గా నియమించాల్సి ఉండగా జీవశాస్త్రం చదివిన వారిని నియమించడం వెనుక మతలపై ఏమిటని జిల్లాలో ట్రెజరీ అనుభవం ఉన్నవారు దొరకడం లేదా అని ప్రశ్నిస్తున్నాడు. బడిలోని విద్యార్థులకు పాఠాలు చెప్పవలసిన రామగుండం ప్రాంతంలోని ఒక స్కూల్ అసిస్టెంట్ ప్రతిరోజు జిల్లా అధికారుల కారులో తిరగడం తన విధి నిర్వహణను విస్మరించడం వెనుక కారణమేమిటి అనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. గత జిల్లా కలెక్టర్ హయంలో కొందరు మానిటరింగ్ అధికారులు అప్పటి కలెక్టర్ ను తప్పుతో పట్టించి ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. కొందరు మండల విద్యాశాఖ అధికారులను వేధించి వారి నుంచి లబ్ధి పొందినట్లు ఆరోపణలు ఉన్నాయి పెద్దపల్లి విద్యాశాఖ లో నలుగురి పెత్తనం వల్ల విద్యాశాఖ యొక్క పనితీరు మస్కబారిపోయిందని ఆరోపణలు ఉన్నాయి. బాధ్యతలను అప్పగించడంలో ఒక అధికారి ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తుందని ఆరోపణలు ఉన్నాయి. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి గాడి తప్పిన పెద్దపెల్లి జిల్లా విద్యాశాఖ కార్యాలయాన్ని గాడిలో పెట్టాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి

# ఐనవోలు మల్లికార్జున స్వామిని దర్శించుకున్న కామిడి సతీష్ రెడ్డి.

ఐనవోలు కల్చరల్ ప్రతినిధి.



కోరిన కోరికలు తీర్చే భక్తుల కొంగు బంగారం మల్లికార్జున స్వామి అని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి అన్నారు.హన్మకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలో కొలువై ఉన్న శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయాన్ని తెలంగాణ సామాజిక రచన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీష్ రెడ్డి దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఎంతో చారిత్రక ప్రాశస్త్యం వున్న అయినవోలు మల్లికార్జున స్వామి బ్రమరాంబికా దేవి నీ దర్శించుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఆలయాన్ని ఇంకా ఎంతో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.వీరీ తో పాటు మాడుగుల పాపిరెడ్డి దేవేంద్ర దంపతులు ఏడు నూతన వాసుదేవ రెడ్డి, వనజ,కర్ర వాసు దేవ రెడ్డి పరమేశ్వరి దంపతులు దర్శించుకున్నారు.

# కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థిగా డాక్టర్ బండారి రాజ్ కుమార్ ?



కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి కోసం తెలంగాణ బిజెపి అన్వేషణ ముమ్మరం. త్వరలో రానున్న కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి గెలవడం కోసం తెలంగాణ బిజెపి నాయకత్వం దృష్టిసారించింది. ఇందులో భాగంగా తెలంగాణలో అధికారంలోకి రావడం కోసం నాలుగు జిల్లాల్లో ఉన్న గ్రాడ్యుయేట్లను తమ వైపు తిప్పుకోవడం కోసం బిజెపి నాయకత్వం చురుకుగా ఏర్పాట్లు చేస్తున్నది.

కరీంనగర్ స్థానం కోసం బిజెపి నాయకుడు సుగుణాకర్ రావు ప్రముఖ వైద్యులు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ మెంబర్ , యువకులు, తెలంగాణ గ్రాడ్యుయేట్ ఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు ఆర్కే హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ బండారి రాజ్ కుమార్ గారి పేరును బిజెపి రాష్ట్ర నాయకత్వం పరిశీలిస్తున్నట్లు తెలుస్తుంది . ఇప్పటికే క్షేత్రస్థాయిలో తన ప్రచారాన్ని ముమ్మరం చేసిన డాక్టర్ బండారి రాజ్ కుమార్ గారికి రాష్ట్ర అధిష్టానం మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఈ వారం రోజుల్లో బిజెపి అభ్యర్థిని ప్రకటించడం కోసం స్టేట్ కమిటీ కసరత్తు పూర్తి చేసినట్టు తెలుస్తుంది.




# జిల్లా అసోసియేషన్ లో జమ్మికుంట ఫెర్టిలైజర్ నేతలు మధు .రవీందర్ లకు పదవులు





(కరీంనగర్ జోర్దార్ ప్రతినిధి)

జిల్లా అసోసియేషన్ లో జమ్మికుంట నేతలు గజవల్లి మధు దోమ కుంట్ల రవీందర్ లకు పదవులు దక్కడం పట్ల పలువురు హర్షణ వ్యక్తం చేస్తున్నారు . కరీంనగర్ జిల్లా ఫర్టిలైజర్స్ డీలర్స్ అసోసియేషన్ సర్వసభ సమావేశం అఓప బ్రాకెట్ హాల్ కరీంనగర్ లో నిర్వహించడం జరిగినది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఫర్టిలైజర్స్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నీలగిరి హనుమంతరావు పాల్గొన్నారు. అనంతరం ఫర్టిలైజర్స్ డీలర్స్ అసోసియేషన్ నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా పెద్ది లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులుగా జమ్మికుంట మండలం నుండి గజవెల్లి మధు, సహాయ కార్యదర్శిగా దోమకుంట్ల రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం గజవెల్లి మధు, మాట్లాడుతూ నాపై అపారమైన నమ్మకం పెట్టుకొని నన్ను జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర అధ్యక్షులకు మరియు ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు మరియు వివిధ మండలాల డీలర్స్ కు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు డీలర్స్ ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ నా వంతు సహకారం చేస్తానని అన్నారు.



# అబద్ధాలు ఆడటం లో రేవంత్ రెడ్డికి పి హెచ్ డి తో పాటు డాక్టరేట్ ఇవ్వచ్చు...

**కూలిపోయిందన్న కాళేశ్వరమే కాంగ్రెస్ కు దీపం అయ్యింది**

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు**

(హుజురాబాద్ జోర్దార్ నిఘా పడాల రమేష్).



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అబద్ధాలు ఆడటంలో పీహెచ్ డి తో పాటు డాక్టరేట్ ఇవ్వచ్చని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఎద్దేవ చేశారు. ఆదివారం హుజురాబాద్ సిటీ సెంటర్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోరు తెరిస్తే అబద్ధాలు తప్పా నిజాలు రావడంలేదని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను వంద రోజులలో అమలు చేస్తామని చెప్పి ఇప్పటివరకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి సంపూర్ణంగా పూర్తి చేయలేదని అన్నారు. నిన్న జరిగిన ఓట్ల లెక్కింపులో మహారాష్ట్రలో అక్కడి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గట్టిగానే గుణపాఠం చెప్పారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసిన విషయాన్ని మహారాష్ట్ర ప్రజలు గమనించారని అన్నారు. ముఖ్యమంత్రి ఏ ప్రాంతానికి వెళ్లిన అక్కడ సభలో దేవుళ్ళ మీద ఓట్లు వేస్తూ 100 రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి అటు దేవుళ్ళను మోసం చేశారని, దేవుళ్ళ మీద ఒట్లు వేసి మోసం చేసిన ముఖ్యమంత్రి కి ప్రజలను మోసం చేయడం పెద్ద పనేమీ కాదన్నారు. 19జులై 2024 ఫార్మా సిటీ కి గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన ముఖ్యమంత్రి ఇప్పుడు ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటు అని ఇలా చెబుతారని అన్నారు. ఫార్మాసిటీ ఏర్పాటు చేసే ప్రాంతంలో గుడ్లు పెట్టని ప్రదేశమని చెప్పిన ముఖ్యమంత్రి మాటలు పచ్చి అబద్ధమని, రైతులు స్వయంగా అక్కడ పచ్చని పొలాలు చూపిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి వెంటనే ఫార్మసిటిని రద్దుచేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో పైలెట్ ప్రాజెక్టుగా ఏర్పాటుచేసిన దళిత బంధు పథకం ద్వారా ఎంతోమంది దళితులు ఉన్నత స్థాయికి ఎదిగారని, రెండో విడత దళిత బందుపై కూడా ఫ్రీజింగ్ ఎత్తివేసి వెంటనే వారి అకౌంట్లో డబ్బులు జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దళిత బంధు కోసం హుజురాబాద్ లో ధర్నాకు దిగిన దళిత కుటుంబాలను అక్రమంగా అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే అరెస్టులను ఆపివేసి దళిత బంధు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాలు దళితులకు అండగా ఉంటూ వారి సమస్యలపై నిలదీస్తామని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిచి వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కరీంనగర్ మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, తెలంగాణ మెడికల్ సర్వీసెస్ ఆఫ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మాజీ చైర్మన్, ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# టెయిల్ ఎండ్ ప్రాంతాల ఆయకట్టు సమస్యలకు శాశ్వత పరిష్కారంగా పత్తిపాక రిజర్వాయర్....

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు .సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ తో రైతులకు అధిక లాభం..**

**ఆర్థిక వనరులు సమకూరుస్తూ ఒక్కో హామీ అమలు చేస్తున్నాం...**

**ధర్మారం మండలంలోని పత్తిపాక గ్రామంలో రిజర్వాయర్ నిర్మించే స్థలాన్ని పరిశీలించిన మంత్రి శ్రీధర్ బాబు.**

(జోర్దార్ ప్రతినిధి జబ్బార్ ఖాన్ కమాన్ పూర్, ధర్మారం)









టెయిల్ ఎండ్ ప్రాంతాల ఆయకట్టు సమస్యలకు శాశ్వత పరిష్కారంగా పత్తిపాక రిజర్వాయర్ నిలుస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు.

ఆదివారం ధర్మారం మండలంలో పత్తిపాక గ్రామంలో నిర్మించు ప్రతిపాక రిజర్వాయర్ స్థలాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్పు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష , ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పరిశీలించారు.

అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం ద్వారా పెద్దపెల్లి జిల్లా రైతాంగానికి మేలు జరుగుతుందని ఆలోచనతో ఇక్కడి ప్రజాప్రతినిధులు నీటి పారుదల శాఖ మంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి ప్రాథమిక పనులు ప్రారంభించామని అన్నారు. రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన స్థలం, భూ సేకరణ ప్రతిపాదనలు , ఇతర అంశాలతో కూడిన డిపిఆర్ తయారు చేస్తున్నామని అన్నారు.

ప్రభుత్వం చేపట్టే పత్తిపాక రిజర్వాయర్ ద్వారా జిల్లాలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందుతూ 2 లక్షల 40 వేల ఎకరాల స్థిరీకరణతో పాటు నూతనంగా 10 వేల ఎకరాల ఆయకట్టు వస్తుందని అన్నారు. అతి తక్కువ ఖర్చుతో అధిక లాభం సమకూరే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. టెయిల్ ఎండ్ ప్రాంతాల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా పత్తిపాక రిజర్వాయర్ నిలుస్తుందనిలి మంత్రి అన్నారు.

గతంలో కూడా జిల్లాకు ఆయకట్టు అందించే ఎస్ ఆర్ ఎస్ పి, ఎల్లంపల్లి, వరద కాలువ, మిడ్ మానేరు, లోయర్ మాలేరు డాం ప్రాజెక్టులను తమ హయాంలోని నిర్మించామని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం కోసం స్థానిక ప్రజా ప్రతినిధులైన ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రభుత్వంపై బాగా ఒత్తిడి తీసుకొని వచ్చారని అన్నారు.

పెద్దపల్లి జిల్లా రైతుల చిరకాల ఆకాంక్ష పత్తిపాక రిజర్వాయర్ నెరవేర్చే దిశగా ప్రభుత్వం అడుగుల వేస్తుందని, రైతులతో సంప్రదింపులు జరుగుతూ ప్రణాళిక సిద్ధం చేసుకుని ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, ప్రజలకు ఇచ్చిన హామీ అమలు చేస్తున్నామని అన్నారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో గతంలో ఎన్నడు లేని విధంగా మన రైతు సోదరులు అత్యధికంగా వరి సాగు జరిగే ఉత్పత్తి సాధించారని, వరి పంటకు మద్దతు ధరతో పాటు సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని అన్నారు.

గత ప్రభుత్వ హయాంలో రైతులకు ప్రతి బస్తాకు నాలుగు నుంచి ఐదు కేజీలు తరువు పేరుతో మోసం చేశారని, తమ ప్రజా ప్రభుత్వం రాగానే తరుగు లేకుండా పూర్తి స్థాయి పంట కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుంచి సన్న రకం ధాన్యం వడ్లకు బోనస్ రైతులకు అందుతుందని, ఈ కార్యక్రమం వల్ల రైతులు చాలా సంతోషంతో ఉన్నారని మంత్రి తెలిపారు.

ఆర్థిక వనరులను సమకూరుస్తూ ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తామని అన్నారు. మన జిల్లా నుంచి గోదావరి జిల్లాలో తరలిస్తూ ఇక్కడ ఆయకట్టు పెంచడంలో గత ప్రభుత్వాలు ఘోర వైఫల్యం పొందాయని, మన దగ్గర బ్యారేజీలు నిర్మించినా ఎటువంటి అదనపు ఆయకట్టు రాలేదని అన్నారు.

ధర్మపురి నియోజకవర్గంలోనే శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ప్రభుత్వంతో మాట్లాడి యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను మంజూరు చేయించారని, తన శాసనసభ పరిధిలోని ఆరోగ్యం, పాఠశాలలు రోడ్ల నిర్మాణ పనులకు ప్రత్యేక కృషి చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు, రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, నీటిపారుదల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రవాసీ రెడ్డి పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీక వన భోజనాలు.

ఐనవోలు కల్చరల్ ప్రతినిధి.








హన్మకొండ జిల్లా ఐనవోలు మండలము పరిధి లోని యస్.వి కృషి రిసార్ట్స్ లో ప్రవాసీ రెడ్డి పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీక వన భోజనాలు ఘనంగా జరిగాయి. ముందుగా ఉసిరక చెట్టుకుపూజలు చేశారు. అనంతరం యాంకర్ దీప్తి మహిళలతో,పురుషులతో వివిధ రకాల ఆటలు ఆడించారు. అనంతరం ప్రవాసీ రెడ్డి పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల అంజి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రవాసి పేరెంట్స్ మధ్య స్నేహ పూర్వక సంబంధాలు కొనసాగడానికి ఈ వన భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. రెడ్లు అందరూ ఐక్యంగా ఉండాలని సమాజం లో తమ వంతు పాత్ర పోషించాలని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేపట్టి ముందుకు పోతామని అన్నారు. కొత్త సభ్యులు పరిచయం చేసుకున్నారు. అందరికీ మంచి వేదిక ఇచ్చిన ఎస్.వి రిసార్ట్స్ అధినేత పోలేపల్లి రాజి రెడ్డి ని ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదాత సుఖీభవ అంటూ అందరికీ రుచి,శుచికరం అయిన శాకాహార భోజనాలు సమకూర్చిన వంగల విజయభాస్కర్ రెడ్డిని ప్రత్యేకంగా సన్మానించారు. ప్రధాన కార్యదర్శి నేతాని శ్రీనివాస్ రెడ్డి గౌరవ అధ్యక్షులు గోవర వెంకట రంగారెడ్డి ప్రతినిధులు గట్ల శ్రీనివాస్ రెడ్డి,వద్దిరాజు సత్యనారాయణరెడ్డి, కోరెం రఘుపతి రెడ్డి ,మల్లారెడ్డి ఐలినేని, నరసింహారెడ్డి, రాజ శేఖర్ రెడ్డి, కేశవ రెడ్డి,కామిడి సతీశ్ రెడ్డి, వీర రెడ్డినూకల ఉషా రెడ్డి,విజయ లక్ష్మి, నేతాని సులోచన, దేవేంద్ర,సుజాత, పాపి రెడ్డి, వాసు దేవ రెడ్డి,సుమారు 300 మంది ప్రవాసీ రెడ్డి బంధువులు పాల్గొన్నారు.

# లోక కళ్యాణార్థం నిర్వహించే శ్రీ వైష్ణవ అయిత అతి రుద్ర చండీయాగం మహాద్భుతం

**:మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి**

(నిర్మల్ జోర్దార్ ప్రతినిధి)



లోక కళ్యాణార్థం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నటువంటి శ్రీ వైష్ణవ అయిత అతిరుద్ర చండీ యాగం మహా అద్భుతమని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారు. ఆదివారం రుద్ర యాగంలో భాగంగా నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా జిల్లా కేంద్రంలో అతిరుద్ర యాగాన్ని బ్రహ్మాండంగా నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. నిర్వహిస్తున్న రుద్రయాగంతో అన్ని శుభాలు జరుగుతాయని ఆయన తెలిపారు. అనంతరం అక్కడ నిర్వహిస్తున్న రుక్మిణి సమేత వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఆయన తిలకించారు. అనంతరం అతిరుద్ర చండీ యాగాన్ని నిర్వహిస్తున్న శ్రీకృష్ణ పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త అల్లోల మురళీధర్ రెడ్డి,నాలం శ్రీనివాస్, పాకాల రామ్ చందర్,ఆమెడ శ్రీధర్, చిట్టి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమ పథకాల పై సాంస్కృతిక సారథి కళాజాత

కరీంనగర్ జోర్దార్



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార,పౌర సంబంధాలశాఖ అధికారి లక్ష్మణ్ కుమార్ పర్యవేక్షణలో సాంస్కృతిక సారధి కళాబృందం కొత్తపల్లి, నాగులమల్యాల,ఆసిఫ్ నగర్ గ్రామాలలో రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ, నిరుపేదలకు రెండువందల యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ పంపిణీ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి పథకం ద్వారా కేవలం ఐదువందల రూపాయలకే సబ్సిడీ ద్వారా గ్యాస్ సిలిండర్ పంపిణీ,మొదటి సంవత్సర కాలంలో 50వేలకు పైగా ఉద్యోగాల కల్పన, స్వయం సహాయక బృందాల ఏర్పాటు, డ్వాక్రా మహిళలకు చేయూత పథకం ద్వారా లబ్ధి, రెసిడెన్షియల్ స్కూల్స్ మెరుగుపరచడం, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు మొదలగు పతకాల పై సాంస్కృతిక సారధి కళాకారులు ఆట,పాటలతో ఉత్తేజపరిచారు కార్యక్రమంలో కొత్తపల్లి పురపాలక సంఘం కమిషనర్ వేణు మాధవ్ గారు,కొత్తపల్లి సీనియర్ నాయకులు పొన్నం సత్తన్న గారు కార్యక్రమంలో సారధి కళాకారులు దుర్గ%శ్రీ%మురళి, ఓల్లలవాణి, పొద్దుపొడుపుశంకర్, పుల్లశ్రావణ్,గొల్లపల్లి శ్రీకాంత్ చారి, కైరితిరుపతిగౌడ్, సోనీ, సంధ్య,అర్చన,రాధా,ఉదయ ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు పాల్గొన్నారు

# ప్రపంచ ఆంటీ మైక్రోబియన్ వారోత్సవాల ముగింపు ర్యాలీ




**ముఖ్యఅతిథి డాక్టర్ జి అన్న ప్రసన్న కుమారి పెద్దపల్లి జిల్లా వైద్యశాఖ అధికారి**

**పెద్దపల్లి జోర్దార్ ప్రతినిధి:**

ప్రపంచ ఆంటీ మైక్రోబియల్ వారోత్సవాల ముగించు కార్యక్రమం సందర్భంగా పెద్దపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి నుండి వాక్ తాన్ ( ర్యాలీ) నీ పురవీధుల గుండా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి అన్న ప్రసన్న కుమారి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పెద్దపల్లి గారు జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరైన డాక్టర్ దగ్గర పరీక్ష చేయించుకుని సరియైన ఆంటీ బయాటిక్స్ మందులు సరైన డోసులో పూర్తి కాలం వాడాలని అని అన్నారు. సూక్ష్మజీవుల ఇన్ఫెక్షన్ బారిన పడకుండా చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మలవిసర్జన తర్వాత వంట వండుటకు ముందు ఆహారం భుజించుటకు ముందు చేతులు సబ్బుతో పరిశుభ్రం చేసుకోవాలన్నారు. ఒకరు వాడే మందులు మరి ఒకరు వాడకూడదు అని అన్నారు. ఈ విషయంలో ప్రజలు అవగాహన పెంచుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి కిరణ్ డిప్యూటీ డిఎం ఎచ్ ఓ, మంథిని , స్థానిక వైద్యులు డాక్టర్ శ్రవణ్, డాక్టర్ మమత, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ కిరణ్, అనిల్ క్వాలిటీ మేనేజర్, వెంకటేశ్వర్లు డిప్యూటీ డెమో, రాజేష్ ఎం పి హెచ్ ఈ ఓ మరియు పి ఎచ్ సి రాగినేడు రాఘవపూర్ యు పి ఎచ్ సి పెద్ద పెల్లి ఆరోగ్య కార్యకర్తలు ఆశలు మరియు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# మాలల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ

**(హసన్పర్తి జోర్దార్ ప్రతినిధి)**



ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి హసన్పర్తి మాలల ఐక్యత కోసం డిసెంబర్ ఒకటో తారీఖున హైదరాబాదులో జరిగే పరేడ్ గ్రౌండ్స్ లో ఎ స్సీల అందరూ కలిసి ఉంటే 15/ శాతాన్ని 25 శాతానికి అప్గ్రేడ్ చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేయాలని కానీఈరోజుఅస/హసన్పర్తి మహా మాలనాడు మండల అధ్యక్షుడు అయిన పోతరాజు ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ వద్దు కలిసుంటేనే ఎక్కువ శాతం రిజర్వేషన్ తీసుకోవచ్చని ఉద్దేశంతోటే ఈరోజు ఎస్సీ వర్గీకరణ వద్దు అనే పోస్టర్ను రిలీజ్ చేయడం జరిగింది .సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వ్యతిరేకంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం గా ఏడుగురు జడ్జిల్ ఇచ్చిన వారు ఈ 341 ఆర్టికల్ చదువుకోకుండా తీర్పు ఇవ్వడం జరిగింది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారంగానే సుప్రీంకోర్టు హైకోర్టు జిల్లా కోర్టులో మున్సిఫ్ కోట్లు సబ్ కోట్లు అన్నీ కూడా రాజ్యాంగాన్ని ఆధారం చేసుకుని తీర్పులు ఇవ్వడం జరుగుతుంది. మీరు ఏ రకంగా ఇండివిసల్ తీర్పు ఇవ్వడం జరిగింది. ఇండివిజువల్ గా తీర్పు ఇచ్చినప్పుడు రాజ్యాంగాన్ని వ్యతిరేకంగా మీతీర్పు సరికాదు. 341 ఆర్టికల్ ప్రకారంగా మీరు ఏ రకంగా జడ్జిమెంట్ ఇవ్వడం జరుగుతుంది.

ఎస్సీ రిజర్వేషన్ల వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో మాల కులస్తులు పోతరాజు ప్రభాకర్ మాల మహానాడు అధ్యక్షుని ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది.

జై మాల జై జై మాల డిసెంబర్ 1 వ తేదీన ఎస్సీ రిజర్వేషన్ కు వ్యతిరేకంగా హసన్ పర్తి మాల కులస్తులు రిలీజ్ చేయడం జరిగింది. మండలం గాని జిల్లాలో గాని రాష్ట్రంలో కానీ మాలలందరూ సమైక్యంగా మాలల సింహం గర్జన బహిరంగ సభ కు మాలలందరూ పాల్గొనాలని పిలుపు ఇవ్వడం జరిగింది. పోతరాజు ప్రభాకర్ మాల మహానాడు అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఈ మీటింగ్ లో పాల్గొన్న మాల సోదరులు పోతరాజు ప్రభాకర్ , పోతరాజు రమేష్ ,పోతరాజు మల్లికార్జున్ ,పోతరాజు సారంగం ,పోతరాజు రాజేందర్, పోతరాజు చంద్రమౌళి ,పోతరాజు పాపయ్య పోతరాజు రమేష్ పోతరాజుగణేష్ ,కనకరాజు ,పప్పుల గణపతి, కనకం లిల్లీ,పోతరాజు ప్రసాద్ ,శ్రీకాంత్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రజా పాలన విజయోత్సవ యాత్ర

**(వీణవంక జోర్దార్ ప్రతినిధి)**



ప్రజాపాలన విజయోత్సవ కళయాత్ర కార్యక్రమంలో భాగంగా ఈరోజు వీణవంక మండలం వీణవంక మండల కేంద్రం మరియు బేతిగల్ , గన్ముక్ల గ్రామాలలో గౌరవ జిల్లా కలెక్టర్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి వడ్లకొండ అనిల్ కుమార్ బృందం ఈ కార్యక్రమంలో ఆవునూరి కోమల మహాదేవుని శ్రీధర్ ఎర్ర సురేష్ రావుల తిరుపతి దో గ్గల శ్రీధర్ రావుల సాయికుమార్ కొంకట తిరుపతి ఎండి ఆసియా పోతన వేణి పద్మ గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి ఆహ్వానం

**ముధోల్ జోర్దార్ ప్రతినిధి**



నిర్మల్ పట్టణంలోని శ్రీ వైష్ణవ ఆయుతా చండి అతి రుద్రం శ్రీ సీతారామ సామ్రాజ్య పట్టాభిషేకం శ్రీకృష్ణ పీఠాధిపతి శ్రీకృష్ణ జ్యోతి స్వరూప నంద స్వామి నిర్వహిస్తున్న శ్రీకృష్ణ కాలచక్రం యాగశాలను మరియు భోజనశాలలను సందర్శించి స్వామి వారి ఆశీర్వాదం తీసుకొని ముధోల్ మండలంలోని అష్ట గ్రామంలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి స్వామివారిని ఆహ్వానించడం జరిగింది. దీనికి ఆయన స్థానికులంగా స్పందించి వీలు చూసుకుని వస్తానని చెప్పడం జరిగింది. అనంతరం జిల్లా కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావుని-నిర్మల్ మార్కెట్ చైర్మన్ సోమా భీమారెడ్డిని కలిసి శాలువా శాలువాతో సన్మానం చేసి రాము మందిర ఆహ్వాన పత్రిక అందజేసి తప్పకుండా రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ ఆర్మూర్ సంతోష్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుకన్య రమేష్, మాజీ ఎంపిటిసి సురుగుల సునీత పోశట్టి, మాజీ సర్పంచ్ కండల అశోక్, బాలగారి ముత్యం, రావుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# బంధు మిత్రులతో ఆటపాటలతో వనభోజనం.

**ఘనంగా కార్తీక మాస వన మహోత్సవం.**

**(జోర్దార్ ప్రతినిధి జబ్బార్ ఖాన్ కమాన్ పూర్)**







కమ్మ కుల బాంధవులు ఆటపాటలతో బంధుమిత్రులతో హుషారుగా దినమంతా వనభోజనంలో గడిపారు.

కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆదర్శనగర్ లో గల సానా గార్డెన్లో కార్తీకమాస వనమహోత్సవం ఆదివారం కమ్మ కుల బాంధవులు ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి జిల్లాలో గత 50 సంవత్సరాలుగా నివసిస్తున్న ఆంధ్ర నుండి వలస వచ్చిన కమ్మ కుల బంధువుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముందుగా జ్యోతి వెలిగించి కార్యక్రమాలను ప్రారంభించుకున్నారు. కమ్మవారి కార్తీక వన సమారా మహోత్సవంలో పెద్దపెల్లి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న కమ్మ కులస్తులు సుమారు 250 మంది వన మహోత్సవం నిర్వహించి వనభోజనాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉసిరి చెట్టుకు పూజ చేశారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని అందరు కలిసి ఒకే చోట కార్తీకమాసం వనభోజనాల్లో పాల్గొన్నారు. ఇందులో పెద్దపెల్లి జిల్లాలో నివసిస్తున్న వ్యవసాయదారులు ,సింగరేణి, ఉద్యోగులు ఎన్టీపీసీ , ఎఫ్సీఐ, గోదావరిఖని ,ప్రశాంత్ నగర్, మారుతి నగర్ ,శ్రీరామ్ నగర్ ,నుండి భారీ ఎత్తున తరలివచ్చారు. అలాగే చిన్నారులు చేసిన భరతనాట్యం కూచిపూడి నృత్యం పలువురిని ఆకర్షించింది. అలాగే చిన్నారులకు నిర్వహించారు. క్విజ్ పోటీలను నిర్వహించి చిన్నారులకు బహుమతులను అందజేశారు. కమ్మ కుల బంధువులు అందరూ కలిసి లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా గార్డెన్ అధినేత సానా రామకృష్ణ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమ్మ కులస్తుల రాష్ట్ర సంఘం కమిటీ సభ్యుడు వేణుగోపాల్ శావ నరసింహారావు, పెద్దపల్లి జిల్లా కమిటీ మన్నె రవికుమార్, కంటిపూడి రామకృష్ణ, ముప్పారపు శ్రీనివాస్, యార్లగడ్డ వెంకట రాంబాబు, కట్ట రామారావు, వెంకటరమణ ,గుడవర్తి గోవిందు ,పెండ్యాల రాంబాబు, సూర్యదేవర జ్యోతి ,మందల వెంకటేశ్వరరావు, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

# మడ్డి రాజ్ కుమార్ కు ఘన సన్మానం చేసిన ఐ ఎన్ టి యు సి నాయకులు.

**(జోర్దార్ ప్రతినిధి జబ్బార్ ఖాన్ కమాన్ పూర్)**




రామగిరి మండలం సెంటినరీ కాలనీకి చెందిన సింగరేణి సంస్థ ఐ ఎన్ టి యు సి సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికైన మడ్డి రాజ్ కుమార్ ను కాంగ్రెస్ మరియు ఐఎన్టీయూసీ నాయకులు ఆదివారం ఐ ఎన్ టి యు సి కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.

మంత్రి దుద్దిల్లశ్రీధర్ బాబు శీను బాబు ఐఎన్టియుసి నాయకులు జనక్ ప్రసాద్ ఆదేశాలతోసింగరేణి ఐఎన్టియుసి సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గా నూతనంగా నియామకమైన మడ్డి రాజకుమార్ కి సన్మానంలి

రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని శ్రీపాద భవన్ ఐఎన్టీయూసీ ఆఫీసులో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నూతనంగా ఐఎన్టియుసి సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియామకమైన మడ్డి రాజ్ కుమార్ ని ఘనంగా శాలువాలతో పూలమాలతో సన్మానించడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఐఎన్టియుసి నాయకులకు శ్రీధర్ బాబు శీను బాబు గుర్తింపు ఇస్తారు అనడానికి మడ్డిరాజకుమారి కి వచ్చిన పదవే నిదర్శనం అని రాబోయే రోజుల్లో ఐఎన్టిసి లో కాంగ్రెస్ పార్టీలో కీలకంగా పనిచేసి పార్టీ యూనియన్ గెలుపులో ముందుండాలని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య,మంథని అసెంబ్లీ నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్,మాజీ ఎంపీపీలు అరెల్లి దేవక్క కొమరయ్య గౌడ్,కోరుకొప్పుల నీరజ తులసిరామ్ గౌడ్,మాజీ జెడ్పిటిసి మైదం భారతి వరప్రసాద్,మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి,మంథని నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు మోత్కూరి అవినాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేగలోపు శ్రీనివాస్,వీరగోని లక్ష్మణ్,ఆసం రాజు,వీరవేన శ్రీను,పివి గౌడ్,శ్రీనివాస చారి మంగయ్య,మారకొండ సంతోష్,తాటి సతీష్,బంకు మల్లేష్,గాజుల భూమయ్య,పంజాల రాకేష్,భూద్దార్థి శీను,కటకం శీను అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆర్టీసీ సేవలను మహిళలు ఉపయోగించుకోవాలి.

**(జోర్దార్ ప్రతినిధి జబ్బార్ ఖాన్ కమాన్ పూర్)**



ఆర్టీసీ సేవలను మహిళలు ఉపయోగించుకోవాలని కాంగ్రెస్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సాంస్కృతిక కళామండలి కళాకారులు పాటల రూపంలో వివరించారు. ఆదివారం ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి మరియు ఇరుకుల్లా గట్టేపల్లి గ్రామాలలో తెలంగాణ సంస్కృతిక సారధి కళాబృందం 6గ్యారంటీలు ప్రజా సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల తమ ఆటపాటలతో అవగాహన కల్పించారు ఈనెల 19 తారీకు నుండి 7 తారీఖు వరకు విజయోత్సవ కళాయాత్ర జిల్లావ్యాప్తంగా కొనసాగుతుందనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి కళాకారులు ఇల్లందుల మల్లేష్ గౌడ్, గుండ్ల స్నేహలత బుర్ర శంకర్ గౌడ్ , సలేంద్ర రాజన్న ,ఢిల్లీ వెంకటస్వామి, నారగోని సరిత , కన్నూరి రేణుక , సాయిల శ్రీనివాస్, జక్కుల సప్న శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

## పాట-తల్లి బాధ!!

1పురిటి నొప్పుల బాధ -పురుషునికే మెరుక?పది మాసములు మోసిన- ముదిత మనసు కెరుక !ఆదిమూర్తులను కన్న- ఆది దేవత కెరుక!
2తల్లి కడుపుకోత తస్కరున కే మెరుక?పాలిచ్చిపెంచిన-పడతి మనసు కెరుక! పాండవులను కన్న-పావని కుంతి కెరుకా!
3పసివాని పసిడి మనసు- పాపాత్మునకేమెరుక? పురుషులలోకెల్ల - పుణ్యపురుషులకెరుక!యాదవకృష్ణుని పెంచిన- యశోదా నందనులకెరుక !ఆత్మీయుల బాధ- అన్యుల కేమెరుక? అనురాగం పంచిన-టటఅన్నాచెల్లికెరుక! అభిమన్యుని కోల్పోయిన- అర్జున సుభద్ర కెరుక!
5అమ్మ ఆవేదన -అనవత్యునకే మెరుక? కనిపించినట్టి-కన్న తల్లి తెరుక! కానవమునకుపంపిన కైకేయి దశరథునకెరుక!7రక్తసంబంధం రాకాసురునకేమెరుక?బాలచంద్రుని కన్న-భారతి ఐతాంబకెరుక!భక్తులను రక్షించు భగవంతుని కేరుక!!



## ఉషారానికి పదవి



(చిత్తూరు జోర్దార్ ప్రతినిధి )

లేపాక్షి ఫౌండేషన్ జాతీయ శతాధిక కవి సమ్మేళనములో ధనాశి ఉషా రాణికి పొట్లూరి హరికృష్ణగారిచే సన్మాన%శీ% తిరుపతి జిల్లా అధ్యక్షురాలుగా నియామక%శీ% తిరుపతి జిల్లా చిన్నగొట్టిగల్లు మండలము భాకరాపేటకు చెందిన రచయిత్రి దనాసి ఉషారాణి లేపాక్షి ఫౌండేషన్ లో నూతన కమిటీ లో బాధ్యతను ఇస్తూ తిరుపతి జిల్లాకు లేపాక్షి ఫౌండేషన్ అధ్యక్షురాలుగా నియమించినట్టుగా అధ్యక్షులు వడ్డీ సుధాకర్ పొట్లూరి హరికృష్ణ తెలియజేశారు.వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన వంద మంది కవులు పాల్గొని జయప్రదం చేయడము జరిగింది.గద్వాల సోమన్న గారి బాలల పుస్తకము అనంతపురము య%శీ% పీ అంబికా లక్ష్మీ నారాయణ యమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్ తొలి జానపద అకాడమి ఛైర్మెన్ పొట్లూరి హరికృష్ణ చే ఆవిష్కరించడ%శీ% జరిగింది .నృత్య ప్రదర్శనలు తో సర్ధారు పాపారాయుడు గారి పాత్రతో కవి సమ్మేళన%శీ% చక్కగా నిర్వహించడము జరిగింది.అనంతపురం సాహితీ చరిత్రలో ఓ మైలురాయిగా కార్యక్రమ%శీ% నిలిచిందని పూర్వ జానపద అకాడమి ఛైర్మెన్ పొట్లూరి హరికృష్ణ అభిన%శీ%దనలు తెలియజేశారు. మేమేంటో సర్టిఫికెట్ తో ఘన%శీ%గా సత్కరించడము జరిగింది.నూతన ప్రణాళికతో సామాజిక సాహిత్య కార్యమాలు నిర్వహి%శీ%చాలనీ పొట్లూరి హరికృష్ణ తెలియజేయడం జరిగింది

## వరంగల్ జిల్లా ఉమ్మడి గోపా ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక మాస వనభోజనాలు

(హనుమకొండ జోర్దార్ ప్రతినిధి
రాజు గౌడ్)





వరంగల్, హన్మకొండ జిల్లాల గోపా కమిటీ ల ఆధ్వర్యంలో వరంగల్ ఖిలా మధ్య కోట పార్క్ లో కార్తీక వనభోజనాల ఆదివారం కార్యక్రమం నిర్వహించడం జరుగింది . ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన దేవాదాయ, అటవీ శాఖ మంత్రిసురేఖ మాట్లాడుతూ కులస్తుల మధ్య ఐక్యత కు కార్తీక వనభోజనాలు దోహదం చేస్తాయాన్నారు. అనంతరం మంత్రి సురేఖ ను గజమాల, శాలువా తో సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ నాగపూరి రాజమౌళి గౌడ్,స్టేట్ గోపా అధ్యక్షులు బండి సాయన్న గౌడ్,కార్యదర్శులు కోల రాజేష్ గౌడ్, కల్లెపు కిరణ్ గౌడ్,వరంగల్, హన్మకొండ జిల్లా గోపా అధ్యక్షులు, కార్యదర్శి డా. బైరి లష్మినారాయణ గౌడ్, డా. చిర్ర రాజు గౌడ్,కార్యదర్శులు బొమ్మెర కుమారస్వామి గౌడ్, తాళ్లపెల్లి సురేష్ గౌడ్,కోశాధికారి అనంతుల రమేష్ గౌడ్,ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా కో - ఆర్డినేటర్ అనగోని సదానందం గౌడ్, అసోసియేట్ అధ్యక్షులు డా. భీమగాని లష్మినారాయణ గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, ఈసి మెంబర్లు మండ శ్యామ్ గౌడ్, నాలెం ఆనంద్ గౌడ్, మార్క అనిల్ గౌడ్, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి గౌడ్, వడ్ల కొండ వేణుగోపాల్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## జ్ఞాపకాలు పంచుకున్న ఎం ఎ ఎం పాఠశాల పూర్వ విద్యార్థులు

- 38 యేళ్ళ తరువాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సూర్యాపేట నవంబర్ 25 జోర్ధార్ ప్రతినిధి:



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంఎఎం ప్రభుత్వ పాఠశాలలో 1985-86సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 38 సంవత్సరాల తరువాత ఒక్కటిగా కలుసుకున్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ట్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్లో ఎంఎఎం పాఠశాలకు చెందిన 1985-86 పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 38 సంవత్సరాల తరువాత కలుసుకున్న స్నేహితులంతా ఆనాటి జ్ఞాపకాలను పంచుకుంటూ నేడు జీవితంలో స్థిరపడిన తీరును తెలుసుకుంటూ పొద్దంతా ఆనందంగా గడిపారు. నాడు విద్యాబుద్దులు చెప్పి నేడు జీవితంలో తాము ఉన్నతంగా ఏదిగేలా తీర్చిదిద్దిన నాటి ఉపాధ్యాయులు కృష్ణమాచారి, నర్సయ్య, లక్ష్మమ్మ, ముత్తయ్యలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల కమిటీ ఆర్గనైజర్స్ సూర్యాపేట మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, బాణాల శ్రీనివాస్, శిరోమణి, భారీ, మల్లికార్జున్,
కుంచం వెంకటేశ్వర్లు, కీసర శ్యాం, ఎన్.సురేష్, గుంటి సైదులు, జబీన్, రాజేశ్వరి, హైమావతి, శ్రీలక్ష్మి, రమణ, సుకణ్య తదితరులు పాల్గొన్నారు.

## వి లవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం కొత్తగూడెం క్లబ్లో..

ముఖ్య అతిథిలుగా.ఎమ్మెల్యే, డి.ఎస్.పి

భద్రాద్రి జోర్దార్ ప్రతినిధి





జిల్లాలో మెగా రక్తదాన శిబిరం, ప్రపంచవ్యాప్తంగా 676 రక్త దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తగూడెం క్లబ్లో, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూనంనేని సాంబశివరావు, స్థానిక ఎమ్మెల్యే,మరియు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి అబ్దుల్ రెహమాన్,పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ శిబిరాన్ని ప్రారంభించిన డి.ఎస్.పి మాట్లాడుతూ రక్తదానం ప్రాణాప్రాయ స్థితిలో ఉన్నటువంటి వారికి మరో జన్మను ప్రసాదింస్తుంది.కాబట్టి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయండి, ఇది ఆరోగ్యానికి ఎంతో మంచిది, రక్తదానం చేసిన వాళ్లు ఆత్మీయంగా ఎదుటి వాళ్ళ ప్రేమను ఆస్వాదిస్తారు. రక్తదానం ఎంతోమంది ప్రాణాన్ని కాపాడుతుంది.రక్తం కుల మతాలకతీతంగా రక్తదానం చేయటం, మహోన్నతమైన విషయం. జీవితానికి ఒక అద్భుతమైన ఔషధం. జంగిల్ జా ఫౌండర్ కిషోర్ మాట్లాడుతూ ఒకె ఒక పిలుపుమేరకు ఎంతోమంది దాతలు స్వతహాగా రావడం శు భప్రదమని,వీరందరికీ ఆ భగవంతుడు ఆశీస్సులు ఆయురారోగ్యాలు ఉండాలని కొనియాడారు. భవిష్యత్తులో ఇంతటి గొప్ప కార్యక్రమానికి,సహాయ సహకారాలు అందించినటువంటి స్థానిక ఎమ్మెల్యే, డిఎస్పి వీరిఇరువురు ఎంతో గొప్పమనసు చాటుకున్నారని, భవిష్యత్తులో వీరి సహాయ సహకారాలు అందిస్తే ఇంకా చక్కటి కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా కిషోర్ మీడియాకు తెలియజేశారు. ఈ రక్తదాన సేకరణకు కొత్తగూడెం గవర్నమెంట్ హాస్పిటల్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్స్ సొసైటీ వారి సేవలు మరువలేనివని ,ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ ఫౌండేషన్ ప్రపంచవ్యాప్తంగా 175 దేశాలలో ఇమిడి ఉంది అంటే,వీరి యొక్క కృషి పట్టుదల వీరిని ముందుకు నడిపిస్తుంది అనటం లో సందేహం లేదు. సర్వలోకమంతా తల్లి యొక్క ప్రేమ, అనే నినాదంతో దాదాపుగా 30 ఏళ్లుగా జాతి వివక్ష లేకుండా, భాషా సంస్కృతికి అతీతంగా, ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించింది వి లవ్ ఫౌండేషన్ అని కొనియాడారు.

## తుంగతుర్తి లో పెట్రోల్ పోసుకొని రైతు కుటుంబం ఆత్మహత్య యత్నం.

సూర్యాపేట నవంబర్ 25 జోర్ధార్ ప్రతినిధి:



తుంగతుర్తి మండలం అన్నారం గ్రామంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద పెట్రోల్ పోసుకొని రైతు దంపతుల ఆత్మహత్యాయత్నం...

ధాన్యం బాగాలేదని వెనక్కి పంపిన మిల్లు యాజమాన్యం...

మనస్థాపంతో కొనుగోలు కేంద్రం వద్ద రైతు గుగులోతు కీమా నాయక్, పున్నమ్మ దంపతులు ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నం...

క్వింటాకు 7 కిలోల తరుగు తీస్తేనే దిగుమతి చేసుకుంటామని మిల్లర్లు చెప్పడంతో ఒప్పుకొని రైతులు...

## ప్రజా పాలన వజ్రోత్సవాలలో సాంస్కృతిక సారధి ప్రదర్శన



(కరీంనగర్ జోర్దార్ ప్రతినిధి)

రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారి ప్రజా పాలన ఏడాది కాలంలో చేసినటువంటి సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు 6 గ్యారంటీల అమలు పై జిల్లా కలెక్టర్ పమేల సత్పతి గారి ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్ గారి పర్యవేక్షణలో కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని బిఎస్ఎన్ఎల్,తపాల కేంద్రాల ప్రధాన కూడల్లలో మరియు గుంటూరు పల్లి చెల్మెడ ఆస్పత్రి కమాన్ వద్ద సంక్షేమ పథకాలు రైతు రుణమాఫీ, గృహజ్యోతి ఉచిత కరెంటు,గృహలక్ష్మి సబ్సిడీ ద్వారా గ్యాస్,మహాలక్ష్మి పథక%శీ% ఉచిత బస్సు ప్రయాణం,50 వేలకు పైగా ఉద్యోగాలు కల్పన, రెసిడెన్షియల్ స్కూల్లో మెరుగుపరచడం, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించడం తదితర పథకాలపై పాటల ద్వారా వివరిస్తూ అవగాహన కల్పించారు కార్యక్రమంలో కళాకారులు దుర్గ%శీ% మురళి,ఓల్లాల వాణి,పొద్దుపోడుపు శంకర్, కైరి తిరుపతిగౌడ్,గొల్లపల్లి శ్రీకాంత్ చారి,సోనీపటేల్,పంతంగి అర్చన,చిలుమలరాదా,గనిక%శీ%టి సంధ్య,కంసాని ఉదయ,నవాజ్ తదితరులు పాల్గొన్నారు

## స్థానిక ఎన్నికలలో బిజెపి జెండా ఎగరడం ఖాయం

:బిజెపి నాయకులు ప్రేమేందర్ రెడ్డి

(నిర్మల్ జోర్దార్ ప్రతినిధి)



రానున్న స్థానిక ఎన్నికలలో బిజెపి జెండా ఎగరడం ఖాయమని బిజెపి రాష్ట్ర నాయకులు,జిల్లా ఎన్నికల పరిశీలకులు ప్రేమేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ సంఘటన సమీక్ష సమావేశం స్థానిక మారుతి ఇన్ హోటల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తవుతున్న సందర్భంగా బూత్ స్థాయిలో ఆయా ప్రాంతాల కార్యకర్తలు నాయకులు కష్టపడి పని చేయాలని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా 35 లక్షల మంది సభ్యత్వ నమోదు తీసుకున్నారని ఆయన తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం అవతరించిందని, ప్రపంచంలోనే అత్యధిక పార్టీ సభ్యత్వం తీసుకున్న పార్టీ బీజేపీయె నని అన్నారు.రాష్ట్రంలో బలమైన పార్టీగా ఎదగడానికి ఇప్పటినుండి పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.దేశవ్యాప్తంగా 10 కోట్ల మంది సభ్యత్వ నమోదు తీసుకున్నారని తెలిపారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను అమలు చేయడానికి ప్రభుత్వం పై బిజెపి పార్టీ ఒత్తిడి తీసుకొస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు అంజు కుమార్ రెడ్డి,నాయకులు అయ్యన్న గారి భూమయ్య,రావుల రామనాథ్,వి. సత్యనారాయణ గౌడ్,మల్లికార్జున్ రెడ్డి, మెడిసమ్మరాజు,సామ రాజేశ్వర్ రెడ్డి,వి.గంగాధర్,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు